క్లుప్తంగా

జగన్నాథం మాస్టర్ భౌతిక కాయానికి నివాళి

కనిగిరి రూరల్: కనిగిరి ప్రాంతంలో ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి మార్గదర్శకులుగా నిలిచి కనిగిరి ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో అధ్యాపకులు పనిచేసి విశేష సేవలందించిన జగన్నాథం మాస్టార్ శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రముఖులు, పూర్వపు విద్యార్థులు, ఉద్యోగులు సందర్శించి నివాళులర్పించారు.

ఎస్సైగా కోటయ్య బాధ్యతల స్వీకరణ


కోటయ్య

పీసీపల్లి: ఎస్సైగా జి.కోటయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల శాతం తగ్గించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

బైక్‌ను ఢీ కొన్న కారు

వలేటివారిపాలెం: కారు, బైక్ ఢీ కొనడంతో భార్యభర్తలకు గాయాలైన సంఘటన మండల కేంద్రమైన వలేటివారిపాలెం నేషనల్ హైవే 167 బి పై ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు పొన్నలూరు మండలం తిమ్మపాలెం గ్రామానికి చెందిన ఎస్. పెద్దిరెడ్డి, భార్య అజిత వలేటివారిపాలెం గ్రామానికి బయలుదేరారు. హైవే రోడ్డు దాటే సమయంలో కందుకూరు నుంచి పామూరు వెళుతోన్న కారు వేగవంగా వచ్చి బైక్‌ను ఢీ కొనడంతో బైక్‌పై ఉన్న భార్యభర్తలు కిందక పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహన సిబ్బంది క్షతగాత్రులను కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

హనుమంతునిపాడు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే..రోశీదుపురం గ్రామానికి చెందిన కోలా రోశయ్య బైకుపై వెనుక కూర్చొని హనుమంతునిపాడు వస్తున్నాడు. మార్గమధ్యంలో బైకు అదుపుతప్పి జారి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి


టంగుటూరులో చదవడం మాకిష్టంలో పాల్గొన పాఠకులు

టంగుటూరు: పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని గ్రంథాలయ నిర్వాహకుడు వర్ధనరాజు తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదలవడం వల్ల రాజమార్గానికి దారి వేసినట్లేనన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యూటీఎఫ్ నేతలు

టంగుటూరు: టంగుటూరు, జరుగుమల్లి మండలాల్లో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. యూటీఎఫ్ నాయకులు వీరాంజనేయులు, శ్రీధర్‌బాబు, ఝాన్సీలక్ష్మీ బాయి, సల్మాన్ పాల్గొన్నారు.

బైక్‌ను ఢీ కొన్న కారు

● భార్యాభర్తలకు గాయాలు

వలేటివారిపాలెం: కారు, బైక్ ఢీ కొనడంతో భార్యభర్తలకు గాయాలైన సంఘటన మండల కేంద్రమైన వలేటివారిపాలెం నేషనల్ హైవే 167 బి పై ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు పొన్నలూరు మండలం తిమ్మపాలెం గ్రామానికి చెందిన ఎస్. పెద్దిరెడ్డి, భార్య అజిత వలేటివారిపాలెం గ్రామానికి బయలుదేరారు. హైవే రోడ్డు దాటే సమయంలో కందుకూరు నుంచి పామూరు వెళుతోన్న కారు వేగవంగా వచ్చి బైక్‌ను ఢీ కొనడంతో బైక్‌పై ఉన్న భార్యభర్తలు కిందక పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహన సిబ్బంది క్షతగాత్రులను కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.


గోపవరపువారిపల్లిలో ఏర్పాటుచేసినగణనాథుడు


జరుగుమలి పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో వినాయక విగ్రహం


ఊళ్లపాలెం లో వినాయక విగ్రహానికి పూజలు


జమ్ములపాలెంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు

జయ జయ శుభకర వినాయక


అయ్యలూరివారిపల్లెలో వినాయక పూజల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, భక్తులు


కదిరి విద్యాసంస్థలో వినాయక చవితి వేడుకల్లో ప్రొఫెసర్లు, విద్యార్థులు


అగ్రహారంలో పూజలందుకుంటున్న గణనాథుడు


ప్రత్యేక పూజల్లో చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం

కనిగిరి రూరల్: వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంతో పాటు, పలు గ్రామాల్లో కొలువు తీరిన గణేషుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. కొత్తపేటలోని గణనాథునికి జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, ఎంపీటీసీ మడతల హజరతమ్మ దంపతులు విశిష్ట పూజలు చేశారు. వినాయకునికి పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశంలు ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ కమిటీ నాయకులు వారి ఘనంగా సన్మానించారు. పట్టణంలో సుమారు 55 వరకు వినాయక విగ్రహాలు కొలువు తీరగా 9వ వార్డులోని వాల్మీకి వీధిలో సుమారు 25 అడుగుల భారీ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కొత్తపేటలో కూడా భారీ గణపతిని ప్రతిష్టించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆయా విగ్రహాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

సీఎస్‌పురం(పామూరు): మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అయ్యలూరివారిపల్లెలో వైఎస్సార్ సీపీ నాయకుడు ముత్యాల నారాయణరెడ్డి, సర్పంచ్ ముత్యాల భారతిరెడ్డి దంపతులు, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి దంపతులు, ముత్యాల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం స్వామివార్లకు గ్రామోత్సవం కనులపండువగా సాగింది. మండలంలోని శీలంవారిపల్లె కదిరి బాబూరావు విద్యాసంస్థల్లో వినాయక చవితి వేడుకలు ప్రొఫెసర్లు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముత్యాల రమణారెడ్డి, తిరుమలరెడ్డి, సన్నపురెడ్డి శివారెడ్డి, పాలుగుళ్ల మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో ప్రతిష్టించి పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పామూరు: వినాయక చవితి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వినాయక ఉత్సవాలను కొన్ని గ్రామాల్లో 3 రోజులపాటు మరికొన్ని గ్రామాల్లో 5 రోజుల పాటు నిర్వహించనున్నట్లు విగ్రహ కమిటీ సభ్యులు తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సీఐ ఎం భీమానాయక్, ఇన్‌చార్జ్ ఎస్సై వెంకట రాజేష్‌లు ప్రత్యేక గస్తీ, టీంలు ఏర్పాటుచేసి ప్రశాంత వాతావరణలో వినాయక ఉత్సవాలు నిర్వహించుకునేలా చర్యలు చేపట్టారు.

వెలిగండ్ల: మండలంలోని వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. వాడవాడలా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేశారు. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలల్లో వినాయకుడి విగ్రహాలను పూలతో అలంకరించారు.

పీసీపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలో సుమారు 70 వరకు విగ్రహాలు ఏర్పాటు చేశారు. విగ్రహాల వద్ద అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గోపవరపు వారి పల్లిలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించగా యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలో వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాడవాడలా గణనాథుడు ప్రత్యేక మండపాల్లో కొలువుదీరాడు. మూలగుంటపాడు పంచాయతీ కార్యాలయం వద్ద హైదరాబాద్ నుంచి భారీ విగ్రహాన్ని తీసుకువచ్చి పూజలు చేశారు. రైల్వేస్టేషన్ రోడ్డులో వజ్రాలతో తయారు చేసిన వినాయక విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూజల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పాల్గొన్నారు. మండలంలో 75 విగ్రహాలు ఏర్పాటు చేశారని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చలానా చెల్లించి ఆన్‌లైన్ నమోదు చేసుకున్నారని ఎస్సై బి.మహేంద్ర తెలిపారు. గతంలో వినాయక విగ్రహం వద్ద మైక్ అనుమతుల కోసం చలానా చెల్లించే వారమని, కానీ తొలిసారి విగ్రహం ఎత్తును బట్టి చలానా చెల్లించడం విడ్డూరంగా ఉందని విగ్రహాల నిర్వాహకులు ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

టంగుటూరు: మండలంలో వాడవాడలా గణనాథుడు కొలువుదీరాడు. విఘ్నేశ్వరుని మండపాలతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రజలు ఉదయాన్నే పత్రిక తీసుకువచ్చి మూషిక వాహనుడికి సంప్రయబద్ధంగా ఉండ్రాళ్లు, కుడుములు, పాయసం, చక్కెర పొంగళి నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు. జయవరంలో బొడ్డురాయి సెంటర్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా 5 అడుగుల మట్టి వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అలాగే జమ్ముపాలెంలో ఆర్యవైశ్యులు ఆరు అడుగుల మట్టి వినాయకుడిని పెట్టి పూజలు చేశారు.

మద్దిపూడి: మండలంలో వినాయకపర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వాడవాడలా విఘ్నేశ్వరుని విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేశారు. అర్చకులు గంద్రకోట శ్రీనివాసశర్మ, కొత్రా లక్ష్మీ నారాయణ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి పూజలు చేశారు. మద్రిపూడి పడమటి బజారులో వైఎస్సార్‌సీపీ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో దాదాపు 12 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జరుగుమల్లి పోలీస్‌స్టేషన్ సెంటర్, మండల పరిషత్ కార్యాలయం సెంటర్‌తో పాటు మండలంలో 72 విగ్రహాలు ఏర్పాటుచేసినట్లు ఎస్సై పున్నారావు తెలిపారు. పాకల బీచ్‌లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నిమజ్జనాలు జరుగుతాయన్నారు. రద్దీ కారణంగా నిమజ్జనం ఆలస్యమైతే తెల్లవారిన తరువాత నిమజ్జనాలు జరుగుతాయని సీఐ సీహెచ్ హజరత్తయ్య పేర్కొన్నారు.

టంగుటూరు: వినాయక ఉత్సవాల నిర్వహణలో విగ్రహ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగమల్లేశ్వరరావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినాయక విగ్రహ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద డీజేలు, మైకులు తక్కువ సౌండ్‌తో పెట్టుకోవాలన్నారు. రాత్రిళ్లు అసభ్యకర నృత్యాలు నిషేధమన్నారు. ఎటువంటి గొడవలకు తావు లేకుండా కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసుల అనుమతి లేకుండా నిమజ్జన తేదీని మార్చకూడదని తెలిపారు.


కనిగిరి వాల్మీకి వీధిలో విశిష్ట పూజలు అందుకుంటున్న గణనాథుడు


విశిష్ట పూజల్లో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి దంపతులు


నారాయిపల్లిలో వినాయకుని విగ్రహం పూజలు చేస్తున్న భక్తులు


మద్రిపూడిలో పూజలు చేస్తున్న అర్చకులు


పామూరులో వినాయక పూజల్లో పాల్గొన్న భక్తులు


జయవరంలో పూజలందుకుంటున్న మట్టి వినాయకుడు

విగ్రహ కమిటీలు అప్రమత్తంగా వ్యవహరించాలి

సీఎస్‌పురం(పామూరు): వినాయక నిమజ్జనంలో గణేష్ మండప ఏర్పాటు కమిటీలు బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా వ్యవహరించాలని సీఐ ఎం భీమానాయక్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఎస్సై బి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన విగ్రహ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద, విగ్రహాల నిమజ్జనంలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే దానికి విగ్రహ ఏర్పాటు కమిటీలే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనవద్దని, తద్వారా ప్రమాదాలు, రెచ్చగొట్టే సంఘటనలు చోటుచేసుకుంటాయన్నారు. నిమజ్జనం మధ్యాహ్నం 1 గంటల నుంచి రాత్రి 9 గంటల లోగా పూర్తిచేయాలని సూచించారు.

పామూరు: వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ ఎం భీమానాయక్ అన్నారు.


సీఎస్‌పురంలో మాట్లాడుతున్న సీఐ భీమానాయక్

స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఆదివారం మండలంలో గణపతి మండపాల ఏర్పాటు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనవద్దన్నారు. నిమజ్జనంలో పిల్లలను తీసుకువెళ్లవద్దన్నారు. ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడినా, అధిక సౌండ్‌తో డీజేలు పెట్టినా కఠిన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఆయన వెంట ఇన్‌చార్జి ఎస్సై వెంకట రాజేస్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కమిటీ ఎంపిక


అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న నేతలు

సింగరాయకొండ: నియోజకవర్గ స్థాయి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వ్యతిరేక క్రిమిలేయర్ రాజ్యాంగ పరిరక్షణ కమిటీని ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సెంటర్‌లో ఎన్నుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ, క్రిమిలేయర్ పేరుతో భవిష్యత్‌లో రాజ్యాంగాన్ని రద్దు చేయాలన్న ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కమిటీకి అధ్యక్షునిగా పులగర క్రిష్టయ్య, కార్యదర్శిగా బొడ్డు రవీంద్ర, కందిపాటి కృష్ణ, ఉపాధ్యక్షులుగా దామవరపు రాంబాబు, పర్రె శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా బ్రహ్మనాయుడు, దుగ్గిరాల పేర్రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రాజా, ప్రచార కార్యదర్శిగా కసుకుర్తి రాజు, మన్నెం మహేష్, సదానందంలను ఎంపిక చేశారు.

వైభవంగా మహానివేదన, గోపూజ

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మహానివేదన, గోపూజ అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్‌శర్మలు వేదమంత్రాల నడుమ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులకు అభిషేకం, ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయం చుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


మహానివేదన ప్రదక్షిణోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ, భక్తులు

డ్రైనేజీలపై నిర్మాణాలు చేపడితే చర్యలు

కనిగిరి రూరల్: డ్రైనేజీ కాలువలపై అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని చెప్పుల బజార్, ఓవీ రోడ్డు ప్రాంతాల్లో చైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ మురికి నీటి కాలువ పరిశుభ్రతలో శానిటరీ అధికారులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇంట్లో నుంచి, షాపుల్లో నుంచి వచ్చే వ్యర్థాలను, చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా ప్రజలను చైతన్యం చేయాలని, మున్సిపల్ రిక్షాల్లో లేదా, చెత్త కుండీల్లో చెత్త వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, రత్తయ్య, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


కాలువ పూడికతీత పనులు పరిశీలిస్తున్న చైర్మన్ గఫార్

వరద బాధితులకు సాయం

కొండపి (సింగరాయకొండ): మండలంలోని పెట్లూరు శ్రీ సహజానంద హైస్కూల్ ఆధ్వర్యంలో విజయవాడలోని వరద బాధితులకు సుమారు రూ.3 లక్షల విలువైన నిత్యావసరాలు పంపిణీ చేసినట్లు కరస్పాండెంట్ ఏ. శ్రీనివాసరావు తెలిపారు. హైస్కూల్ తరపున విజయవాడలోని భవానీపురం, ఊర్మిళానగర్ ప్రాంతాల్లోని సుమారు 140 కుటుంబాలకు 25 కేజీల బియ్యం బస్తాతో పాటు నిత్యావసరాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.


బియ్యం, నిత్యావసరాలతో సహజానంద హైస్కూల్ కరస్పాండెంట్, సిబ్బంది

మాలకొండ ఆదాయం రూ.6,01,831

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన ఆదాయం శనివారం రూ.6,01,831 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. కుంకుమార్చన రూ.18,960, తలనీలాలు రూ.21,275, ప్రత్యేక దర్శనం రూ.1,14,100, లడ్డూ ప్రసాదాలు రూ.1,47,825.. అన్నదానం రూ.2,69,265, రూమ్ అద్దెలు రూ.12,990 కలిపి రూ.6,01,831 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు.

వరద బాధితులకు విరాళాల అందజేత

కందుకూరు: విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు విరాళాలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి అందజేశారు. వీరిలో మున్సిపల్ కాంట్రాక్టర్‌లు నల్లూరి సుబ్బారావు, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, వడ్డివల్లి వెంకట్రావ్, రావి వెంకటేశ్వర్లు, దారం మాల్యాద్రి, పెల్లూరి సుబ్బారావు, గొంది నరసింగరావు, పొడపాటి నాగేశ్వరరావు రూ. 10 వేల చొప్పున, కంద్రా నర్సయ్య, రావి శ్రీనులు రూ. 5వేల చొప్పున విరాళాలు అందజేశారు. అలాగే షిరిడీ సాయి బాబా ఆలయ ట్రస్టు తరపున రూ. 25వేల నిర్వాహకులు పెట్లూరి సుబ్బారావు అందజేశారు. ప్రణవి చిన్న పిల్లలు, కంటి హాస్పిటల్ వైద్యులు నవీన్‌కుమార్, డాక్టర్‌ప్రశాంతి రూ. 50 వేల విరాళాన్ని అందజేశారు.

ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షునిగా బాషా

కందుకూరు: ముస్లిం ఐక్య వేదిక కందుకూరు నియోజకవర్గ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన షేక్ మహబూబ్ బాషా నియమితులయ్యారు. ఈ మేరకు ముస్లిం ఐక్యవేదిక నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు మహబూబ్ బాషాకు అభినందనలు తెలిపారు. నియోజవకర్గంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ముస్లింల ఐక్యత కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.